# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆ ఎంపీ రాములు ◆ బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

కల్వకుర్తి, జూన్ 19 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. మండలంలోని ముకురాల గ్రామానికి చెందిన రాములు అనారోగ్యానికి గురై వైద్య సాయం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీ సహకారంతో రాములుకు రూ.44 వేలు మంజూరయ్యాయి. సోమవారం క్యాంపు కార్యాలయంలో బాధితుడికి చెక్కును ఎంపీ రాములు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్‌తో కార్పొరేట్ వైద్యం

వంగూరు, జూన్ 19 : సీఎం సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్)తో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని ఎంపీ రాములు అన్నారు. మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన కేదారేశ్వర్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.32వేల చెక్కును సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితుడికి ఎంపీ రాములు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



కల్వకుర్తి : బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎంపీ రాములు



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

### 'ప్రజల పాలిట సీఎం కేసీఆర్ దేవుడు'

వెల్దండ, జూన్ 19 : రాష్ట్ర ప్రజల పాలిట సీఎం కేసీఆర్ దేవుడని సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య అన్నారు. మండలంలోని రాచూర్‌లో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి దివ్యాంగులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దివ్యాంగులకు రూ.1000 పింఛన్ పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా దివ్యాంగులను గుర్తించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. దివ్యాంగుల తరఫున సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, సుధీర్, కృష్ణబాయి, దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పేదలందరికీ కేంద్రం రూ.10లక్షలు ఇవ్వాలి

తాడూరు, జూన్ 19 : పేదలందరికీ కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న అన్నారు. మండలంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జి తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, లక్ష్మయ్య, పెంటయ్య, కుర్మయ్య, చంద్రయ్య, రాములు, నర్సింహులు పాల్గొన్నారు.

### ఓటరు నమోదు చేసుకోవాలి

చారకొండ, జూన్ 19 : 18 ఏండ్లు నిండిన యువతీయువకులు తప్పకుండా ఓటరు నమోదు చేసుకోవాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. గోకారంలో బీఎల్‌వోలు చేస్తున్న సర్వేను తాసీల్దార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ఫొటో, తప్పులు, ఇతర వివరాలుంటే బీఎల్‌వోలను సంప్రదించాలన్నారు.

## మాజీ మంత్రికి శుభాకాంక్షల వెలువ



మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జూన్ 19 : మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చిత్తరంజన్‌దాస్‌కు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని మాజీ మంత్రి నివాసానికి వెళ్లి మార్యాదపూర్వ కంగా సోమవారం కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రిని అభినందించేందుకు నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు వచ్చారు.

### బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్సీ

వెల్దండ మండలం కేస్లీ తండా సర్పంచ్ బుజ్జీనాయక్‌ను సోమవారం ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. సర్పంచ్ అనారోగ్యంతో బాధపడుతూ పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకొని వైద్యశాలకు వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్సీ అడిగి తెలుసుకున్నారు. ఆర్థికసాయంగా రూ.3వేలు అందించారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌కుమార్, సంజీవ్‌యాదవ్, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలనుపరి ష్కరించాలి

కందనూలు, జూన్ 19 : ప్రజావాణికి వచ్చే సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. నూతన కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 290 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి సమస్యలను విన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భూ సంబంధిత ఫిర్యాదులు 250, ఇతర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు 40 వచ్చాయి. జిల్లా స్థాయి అధికారులు విధిగా ప్రజావాణికి హాజరు కావాలని, పై అధికారుల అనుమతి లేకుండా గైర్హాజరు కావొద్దన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ముఖ్య ప్రణాళిక శాఖ అధికారి భూపాల్‌రెడ్డి, వివివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 'రక్తదానం గొప్పది'

కందనూలు, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పట్టణంలోని పాత ఎస్పీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన శిబిరంలో 20మంది సిబ్బంది రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మనోహర్ మాట్లాడుతూ రక్తదానం ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో అదనపు ఏసీపీ రామేశ్వర్, ఏఆర్ అదనపు ఎస్పీ భరత్, సర్కిల్ సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజావాణికి అధికారులు హాజరు కావాలి

తెలకపల్లి, జూన్ 19 : మండలంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని తాసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా కాలం నుంచి వివిధ శాఖల అధికారులు గైర్హాజరవుతున్నారని, వచ్చే సోమవారం నుంచి విధిగా హాజరు కావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమన్నారు. కార్యక్రమంలో అధికారుల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు.

### ఉరేసుకొని వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్, జూన్ 19 : జిల్లాలోని జనరల్ దవాఖానలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకున్నది. పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ల వెంకటయ్య(50) మానసిక స్థితి బాగలేకపోవడంతో ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబసభ్యులు పటు చోట్ల చూపించినా ఫలితం లేకపోయింది. ఆదివారం గంట్రావుపల్లిలోని తమ పొలంలో చెట్టుకు ఉరేసుకునేందుకు యత్నించాడని, ఆ సమయంలోనే చెట్టుకొమ్మ విరగడంతో ప్రాణాలతో బయటపడ్డాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో కుటుంబసభ్యులు జిల్లా జనరల్ వైద్యశాలకు తరలించారు. కాగా సోమవారం దవాఖానలోని కిటికీకి లుంగీతో ఉరేసుకొని మృతి చెందాడు. పోలీసులకు విచరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

### దరఖాస్తుల ఆహ్వానం

బిజినేపల్లి, జూన్ 19 : మండలంలోని వట్టెం జవహర్ నవోద య విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశం కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జానకీరాములు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న 201 2 మే 1వ తేదీ నుంచి 2014 జూలై 31 మధ్య ఏడాదిలో జన్మించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 2024 జనవరి 20న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. అర్హత గల ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### నేడు మన ఊరు-మన బడి ప్రారంభం

తిమ్మాజిపేట, జూన్ 19 : మండలంలోని మరికల్‌లో 'మన ఊరు-మన బడి'లో భాగంగా నూతన భవన నిర్మాణం, ఆధునీకరించిన యూపీఎస్ పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రారంభిస్తారని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ప్రదీప్, ఎంఈవో శ్రీనివాసులు సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. జిల్లా సరిహద్దు మరికల్ గ్రామం నుంచి ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ నాగర్‌కర్నూల్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని ప్రదీప్ తెలిపారు.

### జేఈఈలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

కల్వకుర్తి, జూన్ 19 : జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఐటీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాల్లో జేపీ నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. భరత్‌కు 2,321 ర్యాంక్, గంగాధర వరప్రసాద్‌కు 3,785 ర్యాంకులు సాధించారు. మరో నలుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఐఐటీ సీట్లు కైవసం చేసుకున్నారు. విద్యార్థులను సోమవారం ప్రిన్సిపాల్ దానం, ఆర్‌సీవో వనజ, అధ్యాపక బృందం అభినందించారు.

### దరఖాస్తుల గడువు పెంచాలి

వంగూరు, జూన్ 19 : బీసీ కుల వృత్తిదారులను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం అందించే రూ.లక్ష ఆర్థికసాయం కోసం దరఖాస్తు గడువు పెంచాలని నాయకులు కోరారు. మండలంలోని తాసీల్దార్ రాజుకు సోమవారం రజక వృత్తిదారుల మండల సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణయ్య, రేణయ్య, మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

### ఇన్‌చార్జి ఎంపీపీగా వైస్‌ఎంపీపీ

తాడూరు, జూన్ 19 : ఎంపీపీ శ్రీదేవి విదేశీ పర్యటనలో ఉన్నందున మూడు నెలలపాటు వైస్ ఎంపీపీ శివలీల ఎంపీపీ బాధ్యతలు స్వీకరించాలని ఎంపీడీవో గంగమోహన్ నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలో వైస్‌ఎంపీపీ శివలీల ఎంపీపీగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధ్యతలను తూ.చ. తప్పకుండా పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానన్నారు.


**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.216 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar ... **Disputant**
And
M. Vijaya kumar and others ... **Opponents**

To
**NOTICE**

1) M. Vijay Kumar S/o M. Beesanna, age 40 years, H.No.20-185, Teachers colony, Achampet (M), Nagarkurnool Dist. 6300055605.
4) M. Sudhakar S/o M. Nagamuni age 34 years, Junior Assistant, O/o Child Development Project Officer, I.C.D.S. Achampet, Nagarkurnool Dist. 8919848706.
5) B. Gouri Shankar S/o B. Mallaiah, age 40 years, H.No.4-291, Vidyanagar Colony, Achampet (M), Nagarkurnool Dist. 9441167630.

**Opponents No.**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **01-07-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415



**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.217 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar ... **Disputant**
And
M. Venkatesh and others ... **Opponents**

To
**NOTICE**

1) M. Venkatesh S/o M. Gemya, age 43 years, H.No.3-78, Mangali Kunta thanda, Malleboinpally, Jadcherla, Mahabubnagar Dist. 9010677724.
2) J. Chandru S/o J. Pathya Naik, age 52 years, Lineman, AE/OP/Midjil, Jadcherla Division, T.S.S.P.D.C.L., Mahabubnagar Dist. 8143055780
3) M. Vijaya Laxmi D/o M. Gemya, age 38 years, Junior Assistant, Govt. High School, Madina Masjid, Mahabubnagar. 8639025579.
5) Ravinder Naik S/o P. Chandu Naik, age 43 years, Police constable, P.S. - Alampur, Jogulamba Gadwal Dist. 8008040111. **Opponents No.**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **01-07-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415



**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.212 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. ... **Disputant**
And
Ramesh and others ... **Opponents**

**NOTICE**
To

1) Ramesh S/o V.Halya, age 39 years, Machanpally thanda, Machanpally, Mahabubnagar Dist. 9866794828.
2) P. Raghu S/o P. Narayanana, age 35 years, Police constable - 3053, P.S. Ghanpur, Wanaparthy Dist. 8367342669
3) P. Ravinder Naik S/o P.Somla Naik, age 36 years, Police constable - 2329, P.S. Kollapur, Nagarkurnool Dist. 9440655072.
4) Subash Rathod S/o Somla Nayak, age 50 years, Police constable - 1898, P.S, Narayanpet, Mahabubnagar Dist. 9441717229

**Opponents No.**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **01-07-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415



NAMASTHE TELANGANA CLASSIFIEDS
**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**డాక్యుమెంట్లు పోయినవి**

★ తేది 10-12-2022 నాడు TSRTC బస్సులో నాగర్‌కర్నూల్ నుండి కొల్లపూర్ ప్రమాణం చేయు క్రమంలో షబానా బేగం తండ్రి అబ్దుల్‌ఖాదర్ R/o కొల్లాపూర్ గారి ఒరిజినల్ సర్టిఫికేట్లు, ప్లాట్ల డాక్యుమెంట్లు గల బ్యాగు పోయినది. కావున ఎవరికైనా దొరికితే ఈ ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు. సెల్:9949059963.
NT-MBNR

**WANTED**

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**To Book your Classified**
**4 lines Advt**
Rs. **200/-**
Only (B/W)
Additional Line
**50/-** Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794